# సత్యవాక్యము

# THE WORD OF TRUTH

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

**తెలుగు — SATYA VANI**

ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో
మధ్యాహ్నం గం 2-30 కు

**ఇంగ్లీషు — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| సోమవారము | 9-00 to 9-15 p.m. |
| బుధవారము | 9-30 to 9-45 a.m. |

**హింది — SATYA SUSAMACHAR**

| | |
|---|---|
| మంగళవారము, గురువారము, శుక్రవారము | 9-00 to 9-15 p.m. |
| ఆదివారము | 1-30 to 1-45 p.m. |

**తమిళం — SATYA VAZHI**

| | |
|---|---|
| మంగళవారము | 5-30 to 5-45 p.m. |
| గురువారము, శుక్రవారము | 6-45 to 7-00 p.m. |

**మలయాళం — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| మంగళవారము, శుక్రవారము | 3-45 to 4-00 p.m. |

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికి విన్పించండి. తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులలో చేరి ఒక క్రొత్త నిబంధనను ఉచితంగా పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి :

**SATYA VANI**
**P.O. Box. 80**
**KAKINADA – 533 001**

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్ట్ బాక్స్ - 80, కాకినాడ - 533 001

డిటర్ :
పి. ఛోట్

మేనేజింగ్ ఎడిటర్ :
జాషువా గూటం

చిక 1 ఆగష్టు 1984 సంపుటి 5


## సంపాదకీయము

### సువార్త ప్రకటించుము

*(Evongelize)*

ఈ లోకములో సంఘముయొక్క కర్తవ్యము, ప్రయోజనము ార్త ప్రకటించుటయే. ఇతరులను రక్షించుటకే క్రైస్తవులు ంపబడియున్నారు. వ్యక్తిగతముగాను, స్థానిక సంఘముగాను, ్యజనిక సంఘముగాను క్రీస్తుకొరకు ఆత్మలను ఆర్జించుటయే వారి ుక్క తుది లక్ష్యము. దానియొక్క ప్రథమ లక్ష్యము యిది నట్లయితే, అది ఏమిచేసినా, ఎన్ని కూటములు నిర్వహించినా, త మంచి పనిలో నిమగ్నమైయున్నా, ఎంత యిచ్చినా, యీలాం ి ఎన్ని చేసినా అంతమందు అదంతా వ్యర్థమే.

మిమ్మును ఈ ప్రశ్న అడుగనీయండి: యేసు ఈ లోకమునకు ుకు వచ్చెను? ఆయన మానవులమధ్య నివసించి, అద్భుతములు ి రోగులను బాగుచేయుటకు మాత్రమే ఆయన రాలేదు. ఆయన ుకు వచ్చెనో ఆయనే యిట్లు చెప్పుచున్నాడు : "నశించిన దానిని

వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను" (లూకా 19:10). ఆయన దానిని చేయగల్గుటకు, మానవులను రక్షించుటకు గొప్ప వెలను చెల్లించాడు. ఆయన పరలోకమును వీడి, మానవునివలె జన్మించి, తన స్వంత శిష్యులలో ఒకనిచే అప్పగింపబడి, శ్రమ నొంది, రక్తము కార్చి, సిలువపై మృతినొంది, తండ్రియొక్క కుడి పార్శ్వమున ఆసీనుడగుటకై పరలోకమునకు తిరిగి వెళ్ళాడు. ఆయన తన మిత్రులకొరకు కాదుగాని పాపులకొరకును, తన శత్రువుల కొరకును మృతినొందాడు (రోమా 5:8). ఆయన అదంతయు ఎందుకు చేసాడు? మానవుడు రక్షింపబడుటకు జేసాడు. మానవునియెడల ఎంతో కృప, దయ కనుపరచబడెను! ఆయన మానవులయెడల తన ప్రేమను నోటి మాటతో కాదు గాని క్రియా రూపకముగా కనుపరచాడు.

ప్రభువు తన శిష్యులకు ఏమని ఆజ్ఞాపించాడు? తన సందేశమును ఇతరులకు అందించమని ప్రభువు ఎల్లప్పుడు ఆజ్ఞాపిస్తున్నాడు. పరిమితమైన ఆజ్ఞ క్రింద - ఇశ్రాయేలు వంశములో నశించిన గొఱ్ఱెల యొద్దకే వెళ్ళుడి అని క్రీస్తు ఆజ్ఞాపించాడు (మత్తయి 10). ప్రభువు పరలోకమునకు తిరిగి వెళ్ళక కొద్ది సమయము క్రితము, సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుమని ఆయన వారికి ఆజ్ఞాపించాడు (మార్కు 16:15). వెళ్లి, సమస్త జనులకు బోధించమని ఆయన వారికి చెప్పాడు (మత్తయి 23:18). పరిశుద్ధాత్మ శక్తిని పొందేవరకు యెరూషలేమును విడిచి వెళ్ళవద్దని, పొందిన పిమ్మట యెరూషలేము, యూదయ, సమరయ, భూదిగంతములవరకు ఆయనను గూర్చి సాక్ష్యమిమ్మని ఆయన వారికి ఆజ్ఞాపించాడు (అపొ. 1:8).

యేసు పరలోకానికి వెళ్ళిన తరువాత - తన యొక్క రక్షణ సందేశాన్ని ఆకాశం క్రిందనున్న సర్వజనులకు అందించుటకై చేసిన సంకల్పాన్ని (Plan) గూర్చి దూతలకు చెప్పగా, వారు దానిని గూర్చి తెలుసుకోవాలని ఆశించారు. అప్పుడాయన అపొస్తలులను, రక్షింప

బడిన వారిని ఆ బాధ్యతను నిర్వర్తింపమని ఆజ్ఞాపించినట్లు ఆయన వారికి వివరించాడు. మానవులు ఈ విషయములో విఫలులైతే, ఇంకో ప్రత్యామ్నాయ మార్గము (Plan) ఏదైనా ఉన్నదా అని వారు ప్రశ్నించారు. ఇక వేరే మార్గము లేదని ఆయన ప్రత్యుత్తర మిచ్చాడని, ఒక కల్పిత కథ చెబుతుంటారు. మరొక మాటలో, ఆకాశము క్రిందనున్న సర్వసృష్టికి సువార్తను అందించే బాధ్యతను ఆయన తన జనులకు వదలివేసాడు. మనము కృతకృత్యులము కాలేకపోతే, ప్రభువును, మానవజాతిని మనము విఫలము చేసినట్లే. లోకమును రక్షించే, రక్షణ వాక్యమును తీసుకొనిపోవుట మనకెంత భాగ్యము. అయినను అది భక్తిపూర్వకమైన బాధ్యతయే.

అపొస్తలుల కార్యముల గ్రంథములో అపొస్తలుల యొక్క పనిని వారివలన రక్షణ పొందిన వారిని గూర్చి మనము చదివినట్లయితే, వారు స్వచ్ఛమైన సువార్తను ప్రకటించినట్లు చూస్తాం. సువార్తను ప్రకటించుట అంటే ఏమిటి ? మనం క్రీస్తు సువార్తను ప్రకటించడం, బోధించడం, వ్యాప్తిచేయడం గూర్చి మాట్లాడుతున్నాం. అపొస్తలులు పెంతెకొస్తునాడు మొదటిగా సువార్తను ప్రకటించినట్లు అపొ.కా. 2 లో చూడగలం. తత్ఫలితముగా యించుమించు మూడు వేల మంది ప్రభువుకు లోబడ్డారు. ఆయన వారిని తన సంఘానికి చేర్చాడు. ఆ తదుపరి యెరూషలేములో సువార్త పదేపదే ప్రకటింప బడింది. ఈ విషయము ప్రధాన యాజకుని ప్రజల నాయకుల దృష్టికి తేబడినప్పుడు వారు అపొస్తలులను పిలిచి, క్రీస్తును గూర్చిన వర్తమానమును వ్యాప్తి చేయవలదని హెచ్చరించారు. పిమ్మట వారిని చెరసాలలో వేయించి, దెబ్బలు కొట్టించి, యేసు నామమును బట్టి మాట్లాడకూడదని ఆజ్ఞాపించారు. "ఆ నామముకొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభ యెదుటనుండి వెళ్ళిపోయి ప్రతి దినము దేవాలయములోను

ఇంటింటను మానక బోధించుచు; యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి" (అపొ.కా. 5:41-42).

సంఘమునకు గొప్ప హింస కలిగినట్లు అపొ.కా. 8 లో చదువ గలం. శిష్యులు ఆయా దేశములకు చెదరిపోయారు గాని వారు సంచారము చేయుచు సువార్తను ప్రకటించారు. తరువాత ఫిలిప్పు సమరయకు వెళ్ళి సువార్తను ప్రకటించుటవలన అనేకులు విశ్వసించి బాప్తిస్మం పొందారు. చివరిగా ఒక ఇథియోపీయునకు ఫిలిప్పు వాక్యమును బోధించాడు (అపొ.కా. 8:26-29). అతడు మార్పు నొంది, తన మార్గమున ఆనందముతో వెళ్ళిపోయాడు. అపొ.కా. 9 లో సౌలు మార్పు నొందినట్లు యున్నది. అతడు గొప్ప సువార్తికుడై క్రీస్తు సువార్త వ్యాప్తికై తన సమయాన్నంతటినీ వినియోగించాడు. అతడు సువార్త ప్రయాణములు చేసాడు. అన్యులకు సూచనగా కొర్నేలియు అతని యింటివారును మార్పు పొందిన కథనము అపొ. కా. 10 లో ఉన్నది, ఇలాగ రక్షణ పొందినవారిని గూర్చిన సంఘటనలు అపొస్తలుల కార్యములలో రికార్డు చేయబడ్డాయి.

యెరూషలేములో సువార్త ప్రకటింపబడిన తరువాత, యూదయ నుండి సమరయ, ఆసియా ఐరోపాలోని యితర ప్రాంతములకు సువార్త వేగముగా వ్యాపించింది. త్వరలోనే ఎఫెసు, ఫిలిప్పీ, కొలస్స, థెస్సలోనీక, పెరయ, ఏథెన్సు, కొరింథు, రోమావంటి మహానగరములలో యున్నవారు సువార్తను విన్నారు. నిజానికి, ప్రభువు అపొస్తలులకు సర్వలోకమునకు సువార్తను అందించుడి యను గొప్ప ఆజ్ఞ యిచ్చినప్పటినుండి ముప్పై సంవత్సరముల కాలమునుపే, ఆకాశము క్రిందనున్న సమస్త సృష్టికి సువార్త ప్రకటింపబడెనని కొలస్స 1:23లో పౌలు చెప్పగల్గాడు.

ఇదంతా ఎట్లు సంభవించింది? సువార్త యెరూషలేములోనే నిలిచియుండిపోయినట్లయితే ఆలాగు జరిగియుండేది కాదు. పైగా,

ఇక్కడున్న సంఘము బాల్యదశలోనే యున్నది గనుక చేయవలసిన కృషి చాలా యున్నదని వారు తలంచారు. అందువలన మరికొంత కాలము యెరూషలేములోనే నిలచియుండాలని ఆశించారు. వారు అలాంటి ఆలోచనలతో వంద సంవత్సరములు లేక అంతకంటె యెక్కువకాలము గడిపియుండేవారేమో గాని యెరూషలేములో మాత్రమే సువార్త ప్రకటింపబడుట ప్రభువు చిత్తము కాదు. ఆయన సువార్త సర్వలోకమునకు కొనిపోబడవలెనని ప్రభువు ఆజ్ఞాపించాడు. అంటే, ఎవరో ఒకరు వెళ్ళవలసి యున్నది. బహుశ క్రైస్తవులను కదిలింపజేయుటకే ఆదిమ కాలములో దేవుని యొక్క ముందు జాగ్రత్త చర్యద్వారా హింస కల్గినది - తద్వారా, ఇతర ప్రాంతములకు వెళ్లుటవలన పరిచర్య పురోభివృద్ధినొంది, విస్తృతమైంది.

గాని నేడు ఏమి జరుగుచున్నది? ప్రస్తుత తరమందలి తన ప్రజలకు ప్రభువు అదే గొప్ప ఆజ్ఞను యివ్వగా, లోకములో అనేకులు నాశన స్థితిలోనే యున్నారు. లోకములో సువార్త ప్రకటింపబడుచున్నను, చాలా దేశములలో దేవునియొక్క సత్యము ప్రకటింపబడవలసి యున్నది. అది ఎక్కడ ఆరంభమౌతాది? అది నీతోను, నాతోను, స్థానిక సంఘముతోను ఆరంభమౌతాది. సువార్త ప్రకటించుటకు మనమేమి చేస్తున్నాము? సువార్త ప్రకటనకై స్థానిక సంఘము యేమి చేస్తున్నది? ప్రస్తుత అవుసరాన్నిబట్టి, మనమున్న ప్రాంతానికి, మన పట్టణానికి, మన దేశానికి వెలుపటనున్న చోట్లకు సువార్తను అందించటానికి ఎంత కాలము పడతాది?

ప్రభువు దినమున ఆరాధనకు వెళ్ళడం తప్ప, యింకేమీ చెయ్యకుండా కూర్చోవడం మనకు చాలా సులభం. ఆదివారం ఆరాధనకు కూడుకొనుట మాత్రమే సరిపోతుందా? సువార్త ప్రకటించటానికి, సంఖ్యలోను ఆధ్యాత్మికతలోను అభివృద్ధి సాధించటానికి స్థానిక సంఘము ఏమీ చేయకుండా సంవత్సరాలు గడిపెయ్యటం కూడా

తేలికే. అలాగు చేస్తున్నట్లయితే ప్రభువు అభిలషిస్తున్నట్లు మనము కృషి చేస్తున్నామా? అందరు చూడగల్గునట్లు సువార్త ప్రకాశమును మనము ప్రసరింప జేస్తున్నామా? నశించిపోవుచున్న వారిని గూర్చి మనము పట్టించుకొనుటలేదా? మనము జాప్యము చేస్తుండగా, ఆత్మలు సువార్తను ఎరుగకుండగనే నశిస్తూ, నిత్యత్వములోనికి పోతున్నాయి. సోదరులారా, ఇది మనకు అవమానకరం.

మనము స్థానిక సంఘములో భాగమై యున్నాము గనుక ఒక్క క్షణము స్థానికసంఘమును గూర్చి ఆలోచిందాం. ప్రశ్న ఏమంటే, సువార్త ప్రకటనకై సంఘముగా మనకు ఎటువంటి కార్యక్రమమున్నది? మనకేమైనా ఉద్దేశములు గాని, లక్ష్యములు గాని ఉన్నవా? ప్రత్యేక కూటములు జరిపించాలని మనమేమైనా ఆలోచిస్తున్నామా? సభ్యులు బోధించి, ప్రకటింపగల్గునట్లు వారికి శిక్షణ నిచ్చునట్లు తరగతులను వినియోగిస్తున్నామా? సంఘమండలి పురుషులనుండి మనము సహకారము పొందుచున్నామా? ఇవ్వవలసిన రీతిగా మనము యిస్తున్నామా? మనము సత్క్రియలు చేయ పూనుకొనుచున్నామా? దేవుని వాక్యమును ఉపదేశించుటకు ఆయా గృహములలో తరగతులు నిర్వహిస్తున్నామా? రోగులను, బలహీనులను సందర్శిస్తున్నామా? ప్రభువు సంఘమును అభివృద్ధి చేయుటకు మన మున్న ప్రాంతములకు చుట్టుప్రక్కల కూటములు ఏర్పాటు చేస్తున్నామా? సువార్త వ్యాప్తికై మనము ఏమైనా సహాయం చేస్తున్నామా! తొట్రిల్లిన వారిని పునరుద్ధరించుటకై మనమేమైనా ప్రయత్నిస్తున్నామా? మనకేమైనా శిక్షణా కార్యక్రమమున్నదా? మన యొక్క సంబంధములు ఎట్లున్నవి? ప్రభువు పనిలో ప్రతి సభ్యుడు పాల్గొందునట్లు చేయుటకు మనము యత్నిస్తున్నామా? సంఘము యొక్క స్థితిని, దాని అవసరములను దాని అభివృద్ధికై గైకొనే చర్యలను గూర్చి చర్చించుటకు కార్యనిర్దేశక కూటములను ఏర్పాటు

చేస్తున్నామా? సంఘము కూడుకొనే ఒక భవనమును నిర్మించుకొనుటకు మనమేమి చేస్తున్నాము?

నా సోదరులారా, యిప్పుడు మనము ఆ ప్రశ్నలలో కొన్నింటికి జవాబిచ్చినట్లయితే, నిజముగా మనమెక్కడ ఉన్నామో తెలిసికొనుట ప్రారంభిస్తాము. ప్రభువు మనలను కోరుచున్న విధముగా మనమేమైనా చేస్తున్నామో లేదో తెలుస్తాది. మేము ప్రభువు సంఘస్తులం, ఆయన ప్రజలం అని చెప్పినంత మాత్రాన సరిపోదు. మనం సువార్త ప్రకటించాలని ఆయన ఆకాంక్షిస్తున్నాడు. మనము ఆ విధముగా చేసినప్పుడు అభివృద్ధినొంది వ్యాప్తి చెందుతాము. మనము సాకులు చెబుతూ, మనకు మనమే విచారించుట, పరిష్కారము కానేరదు. మనము బొత్తిగా సోమరుల మేమో. ఏమీ చేయకుండా ఉండటం సులభమే. తృప్తిపడి పోతున్నామేమో. మనము మార్పు పొందలేదేమో. లేక పాపులను గూర్చి పట్టించుకొనుట లేదేమో. ఇలాంటివి ఎన్నైనా ఉండవచ్చును. గాని ప్రభువు మనకు చెప్పినట్లు ఇతరులకు సువార్త అందజేయకపోతే, దానికి ఆయన సమ్మతించడు. ఇదియే సంఘమునకు జీవము. నీ రక్షణ, నా రక్షణ, యితరులందరి రక్షణ దీనిపైనే ఆధారపడి యున్నది.

ప్రభువు ప్రజలై యున్న మీరు ఏమిచేస్తున్నారో; ఏమిచేయుట లేదో తీవ్రముగా ఆలోచించమని నేను మీకు విజ్ఞప్తి చేయగోరుచున్నాను. నీవేమియు చేయలేవా? నీవు యింకా ఎక్కువ చేయలేవా? స్థానిక ప్రాంతము నిమిత్తము, లోకము నిమిత్తము మనకు మనమే ఒక కార్యక్రమాన్ని తయారు చేసుకొందాం. ప్రభువు మనకు సహాయం చేస్తాడు. సరియైన నాయకత్వాన్ని, ఆదర్శమును కనుపరిస్తే మన సోదరులు మనకు సహాయం చేస్తారు. విశ్వాసముతోను, ఆసక్తితోను, నిశ్చయతతోను చేద్దాం. ప్రభువుకొరకు మనము కాయకష్టులా కృషిచేస్తే, దానికి అంతమేలేదు. నా సోదరులారా మనము

మేల్కొని. సువార్త ప్రకటించుదము. అదియే పరిష్కారం, అదొక్కటే పరిష్కారం. సువార్త ప్రకటించుము, నేను మీతో మరలా చెప్పున దేమంటే, మనము సువార్త ప్రకటించుదాం.

---

బైబిలుగ్రంథం దేవుని వాక్యం-1

## పరిణామము సంగతి యేమి?

## ( *What about Evolution* )

క్రైస్తవ ఋజువులలో పరిణామ సిద్ధాంతమును తర్కించు ఆవశ్యకత లేశమైనను లేదని అనేక చదువరులు మొదట తలంచవచ్చును. అయినను ఆ పదముయొక్క ప్రాథమిక నిర్వచనమును, క్రైస్తవ్యముతో దానికిగల సంబంధమును మనము చూచినపుడు, దాని స్థాన సంబంధముల నిట్టే గుర్తింపవచ్చును.

బాహ్య శక్త్యాధార మేమియును లేక అల్ప జీవరాసులు జన్మ దశనుండి ఉత్కృష్ట దశకు మారుటను "పరిణామము" అని యందురు. పరిణామమను ఈ పదము మానవునికి వర్తించునపుడతడు ఆదిలో ఏక జీవకణముగా ఆరంభించెనని, తరువాత అనేక మార్పులవలన ఒక క్రిమియాయెనని, ఆ క్రిమి ఒక చేప ఆయెనని ఆ జంతువు ఒక కోతి ఆయెనని, ఆ కోతి క్రమముగా మానవుడాయెనని చెప్పుచున్నది! ఇట్టి నిర్వచనము మానవునికి వర్తించునపుడు అతడు అద్భుతకార్యము ఏమియు జరుగకనే క్రమముగ ఉద్భవించెనని చెప్పుటచే ఈ సిద్ధాంత మునకును, క్రైస్తవ్యమునకును గల సంబంధమును మనము చూడ గలము. పరిణామము క్రైస్తవ్యము అను ఈ రెండును ఒకదాని కొకటి పొసగని పదములు. ఉత్తర దక్షిణ ధృవములవలె అవి రెండును బహు దూరములు. క్రైస్తవులమని చెప్పుకొనువారు,బోధకులు ఈ పదముల వ్యత్యాసమును గ్రహించక ఒకేసారి రెండు గుర్రముల స్వారీ చేయ

యత్నించుచుండగా ప్రసిద్ధ నాస్తికులా భేదమును గ్రహించి ప్రజలలో దేవునియెడలను, బైబిలుయెడలను గల విశ్వాసమును నాశనము చేయుటకు యత్నించుచున్నారు.

## పరిణామము శాస్త్రముచే నిరూపింపబడెనా ?

ఇదేదో పూర్తి అయిపోయిన అంశమువలె అనేకులు "అవునని" సమాధానమిచ్చెదరు. ఈ అంశమునుగూర్చి ఫలాని శాస్త్రవేత్త ఇట్లు చెప్పెను, ఫలాని శాస్త్రవేత్త అట్లు చెప్పెనని వీరు చెప్పుటచే మొదట పొరబడుచున్నారు. ఏదో ఒక గొప్ప శాస్త్రవేత్త పరిణామమును గూర్చి సిద్ధాంతములను తయారుచేసెనను సంగతిని మేము తిరస్కరించము: అయితే ఈ శాస్త్రవేత్త లనేకులు దీని విషయమై తమ ఉద్దేశములను వాస్తవములని కాదు గాని సిద్ధాంతములని మాత్రమే చెప్పుచున్నారు. పరిణామము నిరూపింపబడిన వాస్తవమే అని విశ్వసనీయమైన శాస్త్రవేత్తలెవరును చెప్పలేరు.

శాస్త్రము (Science) అను పదమునకు సరియైన భావార్థమెరుగనందున పరిణామము శాస్త్రముచే నిరూపింపబడెనని చెప్పువారు రెండవమారు పొరబడుచున్నారు. వీరి దృష్టిలో ఏ సిద్ధాంతమైనను, అది శాస్త్రమే! శాస్త్రమనగా "పరిపూర్ణ విజ్ఞానమని" యర్థము. ఏదేని ఒక సంగతి యథార్థమని నిరూపింపబడని యెడల దానిని గూర్చి మనము పరిపూర్ణ జ్ఞానమును కలిగి యుండలేము. అనేక అంకెలను జ్ఞానముతో అటునిటు నమర్చి సంఖ్యలుగా సమకూర్చుట వలన మనకు గణితశాస్త్రము లభించినది. రసాయనిక శాస్త్రవేత్త వేర్వేరు రసాయనికములను గైకొని వాటిని తెలివిగా మిశ్రమము చేసి మన కవుసరమగు పదార్థమును తయారుచేసి యిచ్చుచున్నాడు. అట్లు నిరూపింపబడుటద్వారా పరిపూర్ణ జ్ఞానమని ఋజువు చేయబడినందున మనకు రసాయనిక శాస్త్రము (Chemistry) కలదు. నిరూపింపబడుట ద్వారా పరిపూర్ణజ్ఞానమని ఋజువు చేయబడినది శాస్త్రమని ఎరిగిన

తరువాత పరిణామము ఎట్లు శాస్త్రము కాగలదో లేక అది శాస్త్రము వలన నిరూపింపబడగలదో లేదో మనము ఇట్టే గమనించగలము. పరిణామ సిద్ధాంత్రీకులు ఏక కణాంగజీవి మొదట ఒక పురుగాయెనని, అది అనేక మార్పుల నొందుటవలన ఒక తోకలేనికోతి అయెనని, ఆకోతి క్రమముగ మనుజుడాయెనని ప్రపంచమునకు నిరూపించగలిగితే, అప్పుడు మాత్రమే పరిణామము పరిపూర్ణ జ్ఞానమని చెప్పకొన వచ్చును. అప్పుడు మాత్రమే పరిణామము శాస్త్రముచే నిరూపింప బడెనని మేమంగీకరించెదము.

ప్రస్తుతము ఇంకొక ప్రశ్న : విజ్ఞానశాస్త్రపు ఏ శాఖవలన పరిణామము నిరూపింపబడెను ? విజ్ఞానశాస్త్ర మనునది గంభీరపద మగుటచే అందనేక శాఖలు గలవు అయితే పరిణామ సిద్ధాంతవేత్త తన ఋజువులకు ముఖ్యముగ ఆధారపడు శాఖలు కొన్ని మాత్రమే యున్నవి. అతడు ముఖ్య ఋజువులని చెప్ప అంశములపైననే వారి సిద్ధాంతము నిలుబడుటగాని, కూలిపోవుటగాని జరుగునని గ్రహించి, వాటినే మనమిప్పుడు గమనించుదము. ఈ క్రింది శాస్త్ర శాఖలచే వారి సిద్ధాంతము నిరూపింపబడని యెడల, అది మరి దేని వలనను నిరూపింపబడదు.

## జీవశాస్త్రము
## (*Biology*)

జీవకోటికి సంబంధించిన శాస్త్రము జీవశాస్త్రము. సమస్త జీవరాసులను గూర్చిన సత్య సమాచారములన్నియు నిందు కలవు. జీవనాధారభూతమైన జీవకణముపై (Life cell) ఈ శాస్త్ర పరిశోధన ఆధారపడియున్నది. మానవునితోసహా ప్రతి ప్రాణియు, జీవకణములతో తయారుచేయబడి యున్నది. పరిణామ సిద్ధాంతవేత్త దీనిని గ్రహించి తన జ్ఞానమందు దేవుని ఉనికిని తిరస్కరించి, ఆదిలో

'జీవము' ఏక జీవకణమునుండి ఉద్భవించెనని, అది వివిధ మార్పులను చెందుటలో ఒక పురుగువలెను, ఆ పురుగు ఒక చేపవలెను, ఆ చేప ఒక కోతివలెను, ఆ కోతి చివరకు ఉత్కృష్టజీవియైన మానవునివలెను తయారాయెనని తలంచెను. (అయితే ఈ మానవుడు దేనివలె మార్పు చెందునో ఆశ్చర్యం!!) అన్ని జీవుల కణములు ఒకేవిధమైనవని మొదట వారు తలంచి పప్పులో అడుగువేసిరి. ఆధునిక జీవశాస్త్రపు ప్రయోగములు అన్ని జీవుల కణములు వేరువేరుగ నుండునని నిరూపించినవి. చేపలకు ఒక రకమైన కణములు, కోతులకు వేరొకరకమైన కణములు, మనుజుల కింకొక రకమైన కణములున్నట్లు నిరూపింపబడెను. మనము భుజించు మాంసముల రుచులు వేర్వేరుగ నున్నవంటే, ఆయాజీవుల మాంసము రకరకములైన కణములచే తయారుచేయబడె నన్న మాట.

జీవరాసులన్నియు ఏక కణాంగ జీవినుండి వివిధ మార్పుల వలన ఉద్భవించెననునది పరిణామవు ప్రాథమిక ఉద్దేశమై యున్నది. నేడింకను ఆ మొదటి ఏకకణాంగ జీవులనునవి విస్తారముగ లభించు చున్నను, వానిలో ఒక్కటి కూడ ఉత్కృష్ట దశకు మారలేనట్లు జీవశాస్త్రము నిరూపించుటచే పరిణామము గొప్ప మారణాఘాతము నకు పాల్పడవలసి వచ్చుచున్నది. మత్స్యవు జీవ కణములు కోతి కణముల వలె మార్పు చెందుట ఇంకను వారు గమనించ నందున ఓడిపోయిరి. అయితే జీవశాస్త్రములో ఎప్పుడో వ్రాయబడిన ప్రతి "జీవరాశియు దాని జాతినుండి ఉద్భవించెను" అను సంగతిని మనకు తెలిసిన పరిశోధన లన్నియు నిరూపించు చున్నవి.

## పిండోత్పత్తి శాస్త్రము
## (Embryology)

ఇది గర్భాశయములోని జీవమును గూర్చి, అనగా అది గర్భములో పడినది మొదలుకొని దాని జననమువరకును పరిశోధించు

శాస్త్రము. నిరాశ జెందిన పరిణామ సిద్ధాంతీకులు, "మనుష్య పిండము గర్భములో ఆయా మార్పులను జెందుటద్వారా అభివృద్ధి జెందునని" చెప్పిరి. దీనిని బట్టి ఈ పిండము మొదట ఏక కణాంగ జీవివలె గర్భాశయములో ఆరంభమై క్రమముగ అది ఒక దశలో చేపవలె కన్పడునని, మరియొక దశలో అది తోకగల జంతువువలె నగుపడునని, ఆ తరువాత దశలో కోతివలె కన్పడునని వారి యుద్దేశము. దీనినే వారు "ఉపసంహారక సిద్ధాంతము" (Theory of Recapitulation) అని పిలచిరి. (అయితే యుక్త కాలమునకు ముందే జన్మించిన శిశువులు, గర్భ విచ్ఛిత్తి వలన వెలుపలకి వచ్చిన శిశువులు, చేపలవలెను, కోతులవలెను ఉండుటలేదు. మరి దేమి చిత్రమో). ఆధునిక విజ్ఞాన శాస్త్రము ఈ ఉపసంహారక సిద్ధాంతమును తునాతునకలుచేసి మనుష్య పిండము ఏదశలోనైనను అల్పజీవరాశివలె యుండ దనియు అన్ని పరిస్థితులలోను, అన్ని సమయములలోను అది మానవ జీవకణముతో ఏర్పడి మనుష్య పిండము వలెనే యుండునని నిరూపించినది.

ఏక కణాంగ జీవి ఆయా మార్పులవలన మానవునిగా నగుటకు కొన్ని లక్షల సంవత్సరములాయెనని వారే చెప్పుదురు. అయితే కొన్ని లక్షల సంవత్సరములలో జరిగిన ఈ మార్పు అంతయును 9 నెలలో జరుగునని చెప్పుటలో వారి సిద్ధాంతము అసంభవమైనదని పచ్చి అబద్ధమని నిష్పక్షపాతియైన ప్రతివాడును ఇట్టే గమనించగలడు. నిజానికి 3వ నెల వచ్చుసరికి గర్భాశయములోనున్న శిశువు అన్ని అవయవములను కలిగియుండుటచే వారు చెప్పెడి ఈ ఉపసంహారకసమయము ఈ మూడు నెలలకు ముందుగనే యుండవలెను. పరిణామ సిద్ధాంతీకుల ఓటమి పిండోత్పత్తి శాస్త్రమువలన అంత విపులముగా కన్పడుచున్నది. కేర్ల్ వోస్ట్ అను నతడు "పరిణామ మంతయు అసాధారమైన పచ్చి అబద్ధమని" చెప్పెను.

# లుప్తజంతు శాస్త్రము

## ( *Paleontology* )

ఇది భూమిలోనుండి త్రవ్వి యెత్తబడిన శిలా రూపమైపోయిన పురాతన జంతు సంబంధ శాస్త్రము. శిలారూపమైయున్న ఆయా జంతువుల భాగములను (Fossils) విజ్ఞాన శాస్త్రము సంపాదించెనను దానిని మేము సంతోషముతో అంగీకరించెదము. పరిణామమునకు అంతిమ విజయము విజ్ఞానశాస్త్రము ఈ శాఖలోనే దొరకగలదని ఈ సిద్ధాంతీకులు తలంచిరి. మనుష్యునికిని, తోకలేని కోతులకును మధ్యనున్నట్టి మనుజులను వారు కనుగొనినట్లు చెప్పుదురు. వాటిని గూర్చి వివరించుటకిచ్చట స్థలము లేదు. "అయితే ఈ జీవుల అస్థికలను వారు నిజముగ కనుగొనిరా?" అనుదానికి "లేదు" అని మేము వక్కాణించి జవాబు చెప్పుచున్నాము. ఇంతకు వారు కనుగొనినవి ఒక పుర్రె ఎముక, ఒక దంతపుటెముక, కొన్ని చిన్న చిన్న ఎముకలు, ఒక దంతము మాత్రమే. మిగిలిన ఆకారమంతయు "ఊహ" వలన సమకూర్చబడెను. ఇట్లు నిర్మించబడి, మనవస్తు ప్రదర్శనశాలలలోనున్న కోతి మనుజుల ఆకారము లన్నియును పరిణామ సిద్ధాంతీకుల మహోద్రేకకల్పన మాత్రములై యున్నవి. అయినను అదే వారీయకలిగిన గొప్ప ఋజువట! వారిగొప్ప ఋజువును ఇంకను పరిశీలించిన అది ఎంత పచ్చి అబద్ధమో ఇట్టే బయట పడగలదు. పైన కనుగొనబడినవని చెప్పబడిన ఎముకలన్నియు వేర్వేరు జీవులకు చెందినవి: ఒక మానవుని పుర్రెను, కోతి దంతపుటెముకను, కుక్కదంతములను వారు సంపాదించిరి. ఇట్టి కలగలుపుల ఋజువులన్నియును అబద్ధము లగుటచే, నిరాశ జెంది పరిణామ సిద్ధాంతీకులు వాటిని ఋజువులుగా విసర్జించుటకు సంతోషభరితులైరి.

పైన చెప్పబడినట్లు లుప్తజంతు శాస్త్రమునుండి ఈ సిద్ధాంత

వేత్తలు వారి బలమైన ఋజువుల నీయవలెనని యోచించిరి. అయితే దానికి విరుద్ధముగా వారి సిద్ధాంతము అపజయము నెదుర్కొనవలసి వచ్చెను. ఈ శాస్త్రము, పరిణామమునకు మారణాయుధముగ పని చేసినది. నేటివరకు కనుగొనబడిన లెక్కలేని శిలా రూపమైపోయిన జంతువుల అస్థికలలో ఎక్కడను "పరిణామము" సంభవించినట్లు ఒక ఋజువుకూడా దొరకలేదు. సరికదా ప్రతి జీవరాశియు సంపూర్ణాభి వృద్ధి కలిగి అదే జాతినుండి బయల్వెడలినట్లు ప్రతి సందర్భములోను ఋజువగుచున్నది. పురాతన మత్స్యముల అస్థికలను శాస్త్రవేత్తలు కనుగొనిరి. అయితే అవి నేడున్న మత్స్యములకు వేరుగ నేమియును లేవు. అనేక జంతువుల శేషములను వారు కనుగొనిరి. అవి నేడు మన అడవులలో తిరుగులాడు జంతువులకు వేరుగ ఏమియును కన్పడుట లేదు. తోకలేని కోతుల అస్థికలనుకూడా వారు కనుగొనిరి. అవి కూడా నేడు మన మెరిగిన కోతులకు భిన్నముగా కానరావు. చివ రకు వారు మానవ శేషములనుకూడా కనుగొనిరి. అవికూడా పరి పూర్ణముగ పెరిగిన మానవుని అస్థికలై యున్నవి. అందుచే ఈ మాన వునకును, తోకలేని కోతులకును మధ్యనున్న జీవరాసు లేమియో ఇంకను కనుగొనబడవలసి యున్నది! నేడులేని కొన్ని జంతు శేష ములుకూడా కనుగొనబడినవి. ఆయా జంతువులు ఇప్పుడు లేనందున అవి ఉత్కృష్టజీవులుగ మార్పుచెందెనని వారు చెప్పుదురు. అయితే ఈ కనుగొనబడినవి పరిపూర్ణముగా పెరిగిన జంతువుల అస్థికలై యున్నవి. దీనివలన అవి అల్ప జీవదశనుండి రాలేదనియు, అవి పరి పూర్ణముగ పెరిగినట్లు అగుపడుటవలన అవి ఉన్నతదశకు మారలే దనియు ఋజువగుచున్నది.

ఒక క్లుప్తమైన అధ్యాయములో ఈ సిద్ధాంతపు అసత్యముల నన్నిటిని వివరించుట సాధ్యపడదు. జీవోత్పత్తి, పదార్థోత్పత్తి, వివిధ జీవరాసుల ఉత్పత్తి మొ॥గు నవి ఎట్లు కలిగెనో, "పరిణామ" సిద్ధాం

తము చెప్పలేకపోవుచున్నందున దాని బలహీనతను మనము గమనించవచ్చును. జీవరాసు లన్నియును ఆదిలో ఒకే జీవకణమునుండి వచ్చెనని వారు చెప్పెదరు. జీవము, జీవనమునుండియే కలుగగలదని గ్రహించి, ఆ ఏక కణాంగ జీవికి జీవమెక్కడనుండి వచ్చినదని మేము ప్రశ్నించుచున్నాము. సున్నము కొట్టిన సమాధివలె పరిణామము దీనికి జవాబీయలేక నిశ్శబ్దముగ నున్నది. పదార్థోత్పత్తిని గూర్చి చెప్పునపుడు తమ సిద్ధాంతము నాధారముగ జేసికొని పదార్థముకూడ ఆదిలో ఒక చిన్న కణమునుండి ఆరంభమాయెనని చెప్పెదరు. పదార్థము ఏదో ఒక ఆధారమునుండి కలుగవలెనని గమనించుటచే, ఆదిమ కణము ఎక్కడనుండి వచ్చినదని మేము ప్రశ్నించుచున్నాము. వివిధ జీవరాసుల ఉత్పత్తినిగూర్చి పాతగిలిన ఆ సిద్ధాంతమే, అనగా జీవరాసు లన్నియును ఒకే కణమునుండి ప్రకృతి సూత్రములవలన వేర్వేరుగ కలిగిన వనునదియే తప్ప వారింకేమియును చెప్పలేరు. ఆయా జంతువులను పెంచువారు గావించిన ప్రయోగముల ఫలితమువలన వీరి సిద్ధాంతపు పొరపాట్లన్నియును బయల్పడినవి. ఒకే జాతి జంతువుల నతి జాగ్రత్తగా 'కలుపుట' (Cross Breeding) వలన అదే జాతిలో రకరకములైన జంతువులను పుట్టించ వచ్చును. పశువుల జాతినుండి మాంసపు పశువులను, పాల పశువులను అట్లు కలిగించ వచ్చును. అట్లే గుర్రములు, పందెపు గుర్రములను వాటిని కలిగించ వచ్చును. అంతే కానివారు క్రొత్త జంతువులను కలుగజేయలేరు. పశువులనుండి పశువులను, గుర్రములనుండి గుర్రములను మాత్రమే వారు కలుగజేయగలరు. అయినను జీవశాస్త్ర మందున్న 80 లక్షల జీవరాసు లన్నియును ఒకే పూర్వీకుని నుండి కలిగినట్లు నమ్మవలసినదని పరిణామము చెప్పుచున్నది.

మొదట మేము చూపించిన రీతిగ 'పరిణామము' విజ్ఞానశాస్త్ర మందే నిరూపింపబడెనని ఆ సిద్ధాంతీకులు చెప్పుకొనుచున్నారు. వారి

కనుకూలముగ నున్న 3 విజ్ఞానశాస్త్ర శాఖలను అనగా జీవశాస్త్రము, పిండోత్పత్తి శాస్త్రము, లుప్తజంతు శాస్త్రములను యుద్ధభూమిగ వారేర్పరచుకొనుటకు మేమంగీకరించితిమి. అయితే ఈ మూడు శాఖలును వారి సిద్ధాంతమును నిరూపించుటలో ఓడిపోవుటయేగాక, సరిగ దానికి వ్యతిరేకముగ ఋజువుల నిచ్చుచున్నవి. "బైబిలుకు విరుద్ధముగ పరిణామమున్నది" యని వారు చాలా కాలమునుండి చెప్పు కొనుచున్నారు. కాని మన పరిశీలనల ఫలితముగ దానిని "విజ్ఞానశాస్త్ర మునకు విరుద్ధముగ పరిణామమున్నది" యని తప్పక మార్చవలెను.

ఆఖరిగా మీకొక చిన్న సూత్రమును చెప్పవలెనని కోరు చున్నాను. దానిని మరొక వ్యాసములో వివరించు కొందము. నిరూపించబడిన విజ్ఞానశాస్త్రపు వాస్తవ మేదియును బైబిలుకు విరుద్ధముగ లేదు. అంతేకాదు. పరిపూర్ణ విజ్ఞానమని నిరూపించబడిన ప్రతి సంగతితోను బైబిలు ఏకీభవించుచున్నది. దినదినము శాస్త్రీయ లోకపు ప్రజలు ఈ సత్యమును గుర్తెరుగుచున్నారు. విజ్ఞానశాస్త్రపు కథ సంపూర్తిగ లిఖింపబడినపుడు అనేక సంవత్సరముల క్రితమే వ్రాయ బడిన— "ఆదియందు దేవుడు..." అను మాటలతో అది ఆరంభించును.

—మోరిస్ W. R. బెయిలీ.

---

# క్రైస్తవునిగా దేశములో ....

దేశమందు నివసించి సత్యము ననుసరించుము (కీర్తన 37 : 3). దేవుని వాక్యమే సత్యము; దేవుడు సత్యుడు (యోహాను 17:17).

## అధికారము దేవుని మూలమైనది :

"దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడి యున్నవి... నీకు మేలు కలుగుటకై అధికారులు దేవుని పరిచారకులు" (రోమా 13:1-4).

ఈ వాక్యములను అపార్థము చేసికొన్న మధ్య యుగములోని కొందరు పాలకులు దైవదత్తాధికార సంక్రమణ సిద్ధాంతమును విశ్వసించి - పాలకులు దేవుని ప్రతినిధులని, తమ నిర్ణయాలు న్యాయములని, తాము దైవాంశ సంభూతులమని, తిరుగులేని ఆధిపత్యమును ఆపాదించుకొని నియంతలైనారు.

"అధికారము దేవునివలన నియమింపబడినది" - అంటే, అధికార వ్యవస్థ మొదటిగా దేవునివలననే స్థాపింపబడినది అని భావము. (God has ordained the institution of civil government). ఉదా : వివాహ వ్యవస్థ.

ప్రతి పాలకుడు దేవునివలననే నియమింపబడునని పై వాక్యం బోధించుట లేదు.

"అధికారము నొందిన వారిమీద మరి ఎక్కువ అధికారము నొందిన వారున్నారు; మరియు మరి ఎక్కువైన అధికారము నొందినవాడు వారికి పైగా నున్నాడు" (ప్రసంగి 5:8; యోహాను 3:31).

అధికారులు చేయకూడనివి :

a) దుష్టక్రియలు (సామె 16:12).
b) మద్యపానము (సామె 31:4).
c) అబద్ధమాడుట (సామె 17:7).
d) లంచము పుచ్చుకొనుట (సామె 29:4).
e) అబద్ధముల నాలకించుట (సామె 29:12).
f) బుద్ధిమాటలకు చెవి యొగ్గకుండుట (ప్రసంగి 4:13).

అధికారులు చేయవలసినవి :

a) న్యాయము జరిగించుట (సామె 29:14, 3:23).
b) ప్రజాక్షేమము నిమిత్తమై తగు శాసనములు చేసి, అమలు పరచుట (1 రాజులు 12:4).

c) భూమి విషయమై శ్రద్ధ వహించుట (ప్రసంగి 5:9; సామె 12:11, 14:4; 2 దిన 26:10-15; సామె 27:23, 28:19).

d) రక్షణ కల్పించుట (2 సమూ 24:2).

**అధికారుల యెడల పౌరులు :**

1. చేయకూడనివి :

a) ప్రభుత్వమును నిరాకరింపకుము (2 పేతురు 2:10).

b) అధికారమును ఎదిరింపవద్దు (రోమా 13:2).

c) అధికారిని నిందింపవద్దు (అపొ. 23:5).

d) మనస్సునందైనను శపింపవద్దు (ప్రసంగి 10:20).

e) మహాత్ములను దూషింపకుము (2 పేతురు 2:10).

f) కోపము పుట్టింపకుము (సామె 20:27).

g) డంబము చూపకుము (సామె 25:6).

2. చేయవలసినవి :

a) మేలు చేయుము (రోమా 13:3).

b) ఘనపరచుము (సామె 24:29).

c) లోబడుము (1 పేతురు 2:14; రోమా 13:1; తీతు 3:1).

d) సన్మానింపుము (1 పేతురు 2:17).

e) పన్ను, సుంకము చెల్లింపుము (రోమా 13:7; మత్తయి 17:24-27, 22:21).

f) ప్రార్థన చేయుము (1 తిమోతి 2:2).

g) హక్కులను వినియోగించుకొనుము (అపొ. 22:25).

**క్రైస్తవులకు ఈ లోక జీవితము తరువాత :**

1) పౌరత్వము పరలోకమందున్నది (ఫిలిప్పీ 3:20).

2) నిలువరమైన పట్టణమున్నది (హెబ్రీ 13:14; ప్రకటన 21:10-23).

3) నిత్య నివాసములున్నాయి (యోహాను 14:1-3).
"ఈ లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరము నిలుచును" (1 యోహాను 2 : 17).

— ప్రభుదాస్

---

## యేసును బంధించుట
## *(Binding the Hands of Jesus)*

మార్కు 15:1 లో ఈలాగున వ్రాయబడి యున్నది : "ఉదయము కాగానే ప్రధాన యాజకులును పెద్దలును శాస్త్రులును మహా సభ వారందరును కలిసి ఆలోచనచేసి యేసును బంధించి తీసికొనిపోయి పిలాతునకు అప్పగించిరి". ప్రపంచ చరిత్రలో జరిగిన ఘోరకృత్యాన్ని గూర్చి ఇక్కడ మనం చదువగలం. విద్వేషపూరిత హృదయాలు గల మనుష్యులు నిష్కళంకుడగు దేవుని కుమారుడైన యేసును నిజంగా బంధించారు. సిలువ వేయడానికి ఆయనను సిద్ధపరచారు. ఆ దృశ్యాన్ని మనం జ్ఞప్తికి తెచ్చుకొంటే మనం విచారవదనులమౌతాం. యేసును బంధించి పిలాతుకు అప్పగించిన ఆ జనసమూహంపై మనకు ఆగ్రహం రాకమానదు. అయినా, ఏదో ఒక రీతిగా యేసును బంధించుటలో అపరాధులు కానివారెవరు ఇప్పుడుకూడ బహుశ లేరు. అవును, క్రీస్తు యొక్క ప్రభావం వ్యాపించకుండా యుండటానికి ఏదో ఒక రీతిగా మనం బాధ్యులం. అందువలన నేడుకూడా క్రీస్తు మరల బంధింపబడు చున్నాడు. ప్రభువును ఆయన సంఘాన్ని ప్రేమించుచున్నామనుకొనే వారు కూడా ఈ నేరంలో పాలి భాగస్థులు.

మొదటిగా, ఆయన వాక్యాన్ని గూర్చిన అజ్ఞానంద్వారా నేడు క్రీస్తును మనం బంధించుచున్నాము. బైబిలు దైవావేశము వలన కలిగినది. అందరు చదువగల్గునట్లు అది ముద్రింపబడి యున్నది.

2 తిమోతి 3:16-17 లో మనం ఈలాగు చదువగలం: "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది". అయినను మానవులు దాని పవిత్ర బోధలను నిర్లక్ష్యం చేయుచున్నారు. మనలను సంపూర్ణులుగాచేసే గ్రంథం యిది - అయినను మానవులు దానినొక ప్రక్కనే యుంచుచున్నారు. ప్రశస్తమైన వజ్రాలు అందులో యున్నవి, అయినను మానవుల ఆత్మీయ అజ్ఞానాన్ని మనం ఒప్పుకోక తప్పదు. "నా జనులు జ్ఞానము లేనివారై నశించుచున్నారని" పాతనిబంధన కాలంలో దేవుడు చెప్పాడు (హోషేయ 4:6). ఈ హెచ్చరికనుబట్టి 2 తిమో 2:15లో వ్రాయబడినదాన్ని మనం తప్పక గైకొనాలి: "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్త పడుము". మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుడి యని 1 పేతురు 3:15లో మనం హెచ్చరింపబడ్డాము. ఇంకో మాటలో క్రైస్తవులు యితరులకు రక్షణమార్గాన్నిగూర్చి, సత్యారాధననుగూర్చి, దేవుని పిల్లలవలె తమకున్న నిరీక్షణను గూర్చి బోధించువారలుగా యుండాలి. అయితే దేవుని గ్రంథాన్ని చదువకుండినందువలన అనేకసార్లు మనతో వాదించువారిని మార్చలేక పోవుచున్నాము. మనం ఒక కుటుంబముగా కూడి దేవుని వాక్యం చదివి ధ్యానించే అలవాటు చేసికోవాలి. నిజంగా బైబిళ్లు విరివిగా దొరికే ఈ రోజుల్లో దేవుని ధర్మశాస్త్రాన్ని గూర్చిన అజ్ఞానానికి తావులేదు!

—జానీ రామ్సే.

# మీరు ఎక్కువ చేయుచున్న దేమి?

*( What Do Ye More than Others? )*

మత్తయి 5 : 47 లో మన అంతరాత్మలను పరీక్షించునట్లుగా యేసు, "మీరు ఎక్కువ చేయుచున్న దేమి?" యని ప్రశ్నించు చున్నాడు. క్రైస్తవులు కేవలం భక్తిపరులుగా యుంటే చాలని యేసుయొక్క ఉద్దేశం కాదని ఇక్కడ మనకు గ్రహింపవుచున్నది. చదువరీ, యితరులకంటే నీవు ఎక్కువ చేయుచున్న దేమి?

మొదటిగా, యితరులకంటే నీవు ఎక్కువ ప్రేమించుచున్నావా? ఇతరులకంటే దేవుని ఎక్కువ ప్రేమించుచున్నావా? మత్తయి 22:37 లో, "నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనని" యేసు చెప్పాడు. నీవు ప్రేమించుచున్నావా? ఇతరులకంటే క్రీస్తు సంఘాన్ని నీవు ఎక్కువ ప్రేమించుచున్నావా? మత్తయి 6 : 33 లో, "మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి" యని ఆయన చెప్పాడు. నీవు వెదకుచున్నావా? ఇతరులకంటే బైబిలును నీవు ఎక్కువ ప్రేమించు చున్నావా? కీర్తన 119:47 లో మనం ఇట్లు చదువగలం : "నీ ఆజ్ఞలను బట్టి నేను హర్షించెదను, అవి నాకు ప్రియములు". నీ పొరుగువానిని యితరులకంటే నీవెక్కువ ప్రేమించుచున్నావా? "నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను" అని మత్తయి 22 : 39 లో యేసు ప్రభువు చెప్పాడు.

రెండవదిగా, యితరులకంటే క్రీస్తుకొరకు నీవెక్కువ కృషిచేయు చున్నావా? 1 కొరింథీ 15 : 58 లో పౌలు ఇట్లు చెప్పాడు : "కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును కదలనివారును ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి". క్రైస్తవులు ప్రతి సత్కార్యము

చేయుటకు సిద్ధపడి యుండవలెనని తీతు 3:1 లో అతడు మరల చెప్పాడు. నీవు సిద్ధపడి యున్నావా?

మూడవదిగా, యితరులకంటే క్రీస్తుకొరకు నీవు ఎక్కువ శ్రమ ననుభవించుచున్నావా? లూకా 9:23 లో యేసు ఇట్లు చెప్పాడు: "ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను". మనం క్రీస్తును వెంబడించాలంటే మన స్వార్థాన్ని పరిత్యజించాలి. ఆదిమ క్రైస్తవులు హింసింపబడ్డారు. హింసింపబడినవారిని గూర్చి అపొ.కా. 5:41, 42 లో మనమిట్లు చదువగలం: "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభ యెదుటనుండి వెళ్ళిపోయి ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటించు చుండిరి". క్రీస్తుకొరకు శ్రమలనుభవింపవలసివస్తే మనం సంతోషిస్తామా? లేక సణుగుతామా? యితరులకంటే మీరు ఎక్కువ చేయుచున్న దేమి?

— జాన్ స్టేసీ.

## పరుగెత్తు చున్న యోనా
### (*Jonah and Running* )

బైబిలులో యోనా గ్రంథాన్ని చదువుచున్నప్పుడు, దేవుని నుండి పరుగెత్తుచున్నట్టియు, దేవునిదగ్గరకు పరుగెత్తుచున్నట్టియు, దేవునితో పరుగెత్తుచున్నట్టియు, దేవునికి ముందుగా పరుగెత్తుచున్నట్టియు మనుష్యునివలె యోనా మనకు కన్పడుచున్నాడు.

మొదట యోనా దేవునినుండి పారిపోజూచాడు. అందువలన అతడు ఆత్మీయ దౌర్భాగ్యాన్ని మనకు చూపించుచున్నాడు. అతడు దేవుని నెరిగినట్లు అతని క్రియలు తిరస్కరించాయి (తీతు 1:6;

యాకోబు 2:19; 2 తిమో 3:4, 5). ప్రార్థనలేని ఈ నిద్రిపోతును గూర్చి అన్యుడైన ఓడనాయకుడుకూడా ఆశ్చర్యపోయాడు (యోనా 1:6). దేవునినుండి పారిపోవుటవలన యోనా యితరులకు ప్రమాదాన్ని తెచ్చాడు (యోనా 1:4, 7, 11-12; రోమా 14:7). దేవుడు ప్రతిచోట యున్నాడు. గనుక దేవునినుండి ఎవడు దాక్కోలేడని మనం విపులంగా చూడగలం (యిర్మియా 23:24; కీర్తన 139:7-12). ఆయనకు సమస్తాధికారమున్నది. ఒనానొక దినమందు దాన్ని అందరు గుర్తిస్తారు (మత్త 28:18-20; ఫిలిప్పీ 2:9-11). యోనాకు చెప్పినట్లే నీవు వెళ్ళి బోధించుమని దేవుడు మనకుకూడా చెప్పిన సంగతిని మనం గ్రహించాలి (మత్తయి 28:18-20).

తరువాత, యోనా తనకు తానే తెచ్చుకొన్న శ్రమలనుండి తప్పించుకొనుటకు దేవునిదగ్గరకు పరుగెత్తవలసి వచ్చింది (యోనా 2:7). మనం నిజంగా దాగుచోటు దేవుడే యని యిది మనకు చూపించుచున్నది (కీర్తన 32:7; 121:1-8).

ప్రార్థన పూర్వకమైన మారుమనస్సు తరువాత, యోనా దేవునితో పరుగెత్త మొదలుపెట్టాడు. అయినను, దేవుడు యోనాకిచ్చిన వర్తమానం మాత్రం మారలేదని మనం గమనించాలి (యోనా 3:2). నీనెవె ప్రజలకు దేవుడిచ్చిన వర్తమానం యోనా 3:4 లో వ్రాయబడి యున్నది. దానిని వినిన నీనెవె ప్రజలయొక్క ప్రతిస్పందన 5, 6 వచనములలో వ్రాయబడి యున్నది. మారుమనస్సు నొందినందు వలన ఆ ప్రజలు కనికరింపబడిరి (మత్తయి 12:41; యిర్మియా 18:7-8; లూకా 13:3, 5; అపో. కా. 17:30).

యోనా అనుకొన్నరీతిగా దేవుడా ప్రజలను శిక్షించలేనందున నిరుత్సాహపడి, అతడు దేవునికి ముందుగా పరుగెత్త ప్రయత్నించాడు (యోనా 4:2). నశించిపోవుచున్న ఆత్మలను గూర్చి గాక ఒక సొరచెట్టును గూర్చి అతడు ఎక్కువ విచారము కలిగియుండెను

(యోనా 4:4-9). యౌవనస్థుడైన ధనవంతుడొకడు కూడ అట్లే, దేవుని ఆజ్ఞలు అతని అభీష్టమునకు వ్యతిరేకముగా లేనంతవరకు దేవునితో పరుగెత్తాడు (మార్కు 10:17-22). దేవుని వాక్యాన్ని మనం మార్చకూడదని హెచ్చరిక చేయబడింది (ప్రకటన 22 : 18-19; గలతీ 1:6-9).

—గేరీ హాంప్టన్.

---

# ప్రశంస

సీ॥ ప్రభుయేసు నామము - ప్రాకటంబుగ దెల్ప
ప్రచురించినావయ్య 'సత్యవాక్కు'
ప్రభు క్రీస్తు రక్షణ లభియించు నెవ్వారి
కైనను అని దెల్పు క్రీస్తు కథను
రేడియో మూలాన - వేడ్క మీరగ మంచి
వేద సత్యములెల్ల - బోధపరచ
తెలుగున తేటగ తెగులువారల కెల్ల
అందజేసితివయ్య 'అమరవాక్కు'

తే॥ గీ॥ దైవరాజ్యము మరి నీతి దవిలి వెదక
రండి రండని ప్రేమతో - బిలుచుచున్న
జాషువా గూటమును యేసుక్రీస్తు సఖుడ !
అందుకోవయ్య అందరి వందనాలు.

—చార్లస్ పి. బెన్నో
క్రీస్తు సంఘము, కలకత్తా-14.

# క్రైస్తవు డనగా యెవరు ?

## (*Who is a Christian ?*)

క్రైస్తవుడై క్రైస్తవ జీవితాన్ని జీవించువాడు క్రైస్తవుడు. క్రైస్తవుడైన తరువాత క్రీస్తును పోలిన జీవితాన్ని జీవించని వాడు వేషధారుడు. అదే విధంగా ఆత్మమూలముగను నీటిమూలముగను జన్మించకుండా క్రైస్తవ జీవితాన్ని జీవించ యత్నించువాడు దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు (యోహాను 3:3-5).

పాపము విషయమై మృతినొంది, బాప్తిస్మముద్వారా క్రీస్తుతో కూడ పాతిపెట్టబడి, నూతన జీవితాన్ని జీవించుటకు తిరిగి లేచినవాడు నిజక్రైస్తవుడు (రోమా 6:1-4). క్రీస్తునందు అతడొక నూతన సృష్టి. పాతవి గతించెను, సమస్తమును క్రొత్తవాయెను (2 కొరింథీ 5:17). అతనికి క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు (కొలస్స 3:11).

తాను జీవించవలసిన విధానమును గూర్చి యితరులవైపుగాక, క్రైస్తవుడు క్రీస్తువైపు మాత్రమే చూస్తాడు. అతడు క్రైస్తవులవలె నటించుచున్నవారిని, అబద్ధ క్రైస్తవులను అనేకులను చూస్తాడు. అయితే దేవుడు ప్రతివానికి క్రీస్తుద్వారా తీర్పు యిచ్చునని అతడెరుగును. అతడు తన జీవితాన్ని గూర్చి మాత్రమే పూర్తిగా జవాబు చెప్పగలడు.

క్రైస్తవుడు మరణ పర్యంతము నమ్మకముగా యుంటాడు (ప్రక 2:10). క్రైస్తవ జీవితాన్ని ఆరంభించి, అటు తరువాత దాన్ని వదిలేయడు. అతడు స్థిరుడును కదలనివాడును ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తిపరుడై యుంటాడు (1 కొరింథీ 15 : 58). క్రీస్తునందు నిలిచి బహుగా ఫలిస్తాడు (యోహా 15:1-8).

నిజక్రైస్తవుడు క్రీస్తు అనుచరుడు, ఆయనను వెంబడించువాడు. క్రీస్తుయొక్క అడుగుజాడల్లో నడుస్తాడు గనుక అతడు క్రీస్తు

కొరకు శ్రమల ననుభవిస్తాడు (1 పేతురు 2:21). క్రీస్తువలె అతడు హింసలను భరిస్తాడు (2 తిమో 3:12). యేసుప్రభువు యిట్లు చెప్పాడు: "ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను" (లూకా 9 : 23).

నీవు నిజక్రైస్తవుడవా? లేనియెడల నీవు క్రైస్తవుడవై క్రైస్తవ జీవితాన్ని జీవించవా? యేసుప్రభువునందు విశ్వాసముంచుము, నీ పాపముల విషయమై మారుమనస్సు పొందుము, యేసు దేవుని కుమారుడని మనుష్యుల యెదుట ఒప్పుకొనుము, పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుము (యోహాను 8:24; లూకా 13:5; మత్తయి 10:32, 33; అపొ. కా. 2:38). క్రైస్తవుడవై ఆయన సంఘముద్వారా దేవుని ఆరాధించుము, మహిమ పర్చుము.

—జిమ్ మేస్సీ.

---

Regd. No. H/KD—45/KD.H.O

*From*

SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001


To

.................................

.................................

.................................

.................................